వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతిష్టాత్మకమైన వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీవారి దర్శనానంతరం యాత్రికులు వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. శ్రీవారి ఆలయం, బయటి క్యూలైన్లలో ఏర్పాట్లను టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు, ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏర్పాట్లపై పలువురు యాత్రికులను అభిప్రాయాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మన్ బిఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని, కట్టుదిట్టమైన ఏర్పాట్లతో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయని చెప్పారు. టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వేకువజామున 12.05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరిచిన అనంతరం అర్చకులు స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహించి దర్శనాలు ప్రారంభించామన్నారు. తొలిమూడు రోజులు ఇ-డిప్ ద్వారా టోకెన్లు పొందిన యాత్రికులకు మాత్రమే దర్శనం ఉంటుందని, టోకెన్ లేని యాత్రికులు జనవరి 2 నుండి 8వ తేదీ వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శనాలు చేసుకోవచ్చని చెప్పారు. 3,500 మంది పోలీసు, విజిలెన్స్ సిబ్బంది పగడ్బందీ ప్రణాళికలతో భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఎఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

వైభవంగా స్వర్ణ రథోత్సవం

యాత్రికులతో కిక్కిరిసిన తిరుమల

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుమలలో స్వర్ణ రథోత్సవం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు వరకు పురమాడ వీధుల్లో నిర్వహించారు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

శ్రీవారి ఆలయంలో శోభాయమానంగా పుష్పాలంకరణ

శ్రీవారి ఆలయంలో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. మహాద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా అలంకరణలు చేపట్టారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే యాత్రికులకు గొప్ప అనుభూతి పొందేలా ముస్తాబు చేశారు. పది రోజుల పాటు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, నాలుగు టన్నుల కట్ ఫ్లవర్స్ అలంకరణలకు వినియోగించనున్నారు.

వైకుంఠ ద్వార దర్శనంలో ప్రముఖులు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి మిథున్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర శాసన సభాపతి సిహెచ్.అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసులు రెడ్డి, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, కుమార్తెలు సుస్మిత, శ్రీజ, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, నారా రోహిత్ దంపతులు, నిర్మాత డివివి దానయ్య, సినీనటుడు శివాజీ, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్‌కె.రోజా, తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబం

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవులు కుటుంబం

మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్షలు చేస్తున్న దృశ్యం

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని ప్రధాని మోడీతో చెప్పించాలి

- ధర్నాలో సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి జగన్

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని, ప్రభుత్వం రంగంలోనే కొనసాగుతుందని ప్రధాని మోడీతో ఎందుకు ప్రకటన చేయించలేకపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి జగన్ ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాలు జెఎసి చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 1737వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు, ఐద్వా గోపాలపట్నం జోన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విశాఖ ఎంపి శ్రీభరత్, రాష్ట్ర ఎంపిలు కేంద్ర ఉక్కుశాఖ మంత్రివద్దకు వెళ్లి స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు అడగకుండా ప్రైవేట్ ఆర్సిలార్ మిట్టల్‌కు సొంతగనులు కేటాయించాలని కోరడమంటే స్టీల్‌ప్లాంట్‌ను ఏం చేయాలనుకున్నారో తెలపాలని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ కాదు అని అంటూనే ఇఒఐ పేరుతో 32 విభాగాలను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడానికి చర్యలు తీసుకున్నారా? లేదా? తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్య ఎక్కువ కావడం వల్లే కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించినట్లు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెప్పినదానిలో వాస్తవం లేదన్నారు. తొలగించిన ఐదు వేల మంది స్థానంలో ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి ఎందుకు పనులకు నియమించుకుంటున్నారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రభుత్వం చెప్పడమేకాకుండా దానికి అవసరమైన చర్యలన్నీ చేపట్టిందని వివరించారు. ప్లాంట్‌ను రక్షించలేక కార్మికులపైనా, కార్మిక సంఘాలపైనా దుష్ప్రచారానికి పల్లా శ్రీనివాసరావు పాల్పడడాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి అనసూయ, ఐద్వా జిల్లా నాయకులు బి రమణి, జి అన్నపూర్ణ, జి విజయ, ఎన్ ప్రభుదేవా తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే జి.వి.ప్రసాద్ మృతి

ప్రజాశక్తి - రైల్వేకోడూరు (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ (74) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. తిరుపతిలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన అక్కడ తుది శ్వాస విడిచారు. గుంటి ప్రసాద్ 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుల్లో ఒకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, ఒకరు హైకోర్టు అడ్వకేట్‌గా చేస్తున్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. గుంటి ప్రసాద్ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సమతుల్యతతో కూడిన అభివృద్ధి అవసరం

- గిరిజన యువత ముఖాముఖిలో విశాఖ ఎంపి శ్రీభరత్

ప్రజాశక్తి-మధురవాడ (విశాఖ)

దేశం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, గీతం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఎం శ్రీభరత్ పేర్కొన్నారు. ముఖ్యంగా పర్యాటకం, మైనింగ్ అవసరాలు, రహదారుల నిర్మాణంలో అటవీ ప్రాంతాలను తొలగించే సందర్భంలో అడవుల పునరుద్ధరణకు ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం విశ్వవిద్యాలయం ఆవరణలో జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన యువతీయువకులతో మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వారు అడిగిన ప్రశ్నలకు శ్రీభరత్ సమాధానాలు ఇచ్చారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలు ప్రజల సహకారంతో అమలు చేయాలన్నారు. అభివృద్ధి పేరుతో ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అడవుల నరికివేతల విషయంలో ప్రభుత్వాలు సమతుల్యత పాటించక పోతే జరిగే నష్టాలను వివరించారు. బాల్యంలో పదేళ్ల వరకు మాతృభాషను పూర్తిగా నేర్చుకోవాలని, తరువాత ఆంగ్ల భాష, ఇతర భాషల గురించి ఆలోచించాలని గిరిజన యువతకు సూచించారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉచిత విద్యను అందిస్తున్నామని, దీనికి గీతం ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీభరత్

కేరళ గ్రామీణ బ్యాంక్‌తో మారుతి సుజుకి ఒప్పందం

కొచ్చి : కేరళ గ్రామీణ బ్యాంక్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకున్నట్లు మారుతి సుజుకి తెలిపింది. కేరళలో తన కార్ల ఫైనాన్సింగ్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని మారుతీ సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. కొత్త కార్లు మాత్రమే కాకుండా, సెకండ్ హ్యాండ్ కార్లు, కమర్షియల్ వాహనాల కొనుగోలుకు కూడా బ్యాంక్ ఫైనాన్స్ సదుపాయం అందించనుందన్నారు.

మూడేళ్లలో పసిడి రుణాలు పైపైకి

- తనఖా వ్యాపారంపై మైక్రో ఫైనాన్స్ సంస్థల దృష్టి



న్యూఢిల్లీ : గడిచిన మూడేళ్లలో బంగారం రుణాలు నాలుగు రెట్లు పెరిగాయని అంచనా. గత కొన్ని ఏళ్లుగా అన్‌సెక్యూర్డ్ రిటైల్ రుణాలు, డిజిటల్ రుణాలపై అనేక విత్త సంస్థల దృష్టి ఉన్నప్పటికీ అత్యంత వేగంగా బంగారం తనఖా రుణాలు పెరుగుతోన్నాయని యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ బిఎఫ్ఎస్ఐ కాన్ఫరెన్స్ 2025లో నిపుణులు పేర్కొన్నారు. పెరుగుతున్న బంగారు ధరలు, సగటు రుణ పరిమాణం పెరగడం, చిన్న పట్టణాలు, గ్రామీణ రుణగ్రహీతల నుండి నిరంతర డిమాండ్ కారణంగా గత మూడేళ్లలో పసిడి రుణాలు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయని తెలిపారు. కొత్త రిటైల్ రుణాలలో 60 శాతం కంటే ఎక్కువ చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల నుండి వస్తున్నాయని పేర్కొన్నారు. బంగారాన్ని సులభంగా నగదుగా మార్చుకోదగ్గ పూచీకత్తుగా ఉండటమే ఇందుకు నిదర్శనమని భావిస్తున్నారు.

పసిడి రుణ మార్కెట్లలో వేగవంతమైన పంపిణీ, సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు ఎంపికలు, తక్కువ ప్రభావవంతమైన వడ్డీ రేట్ల కారణంగా అన్‌సెక్యూర్డ్ క్రెడిట్ కంటే గోల్డ్ లోన్స్‌నే గ్రహీతలు ఎక్కువగా ఇష్టపడుతున్నారని యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ నివేదిక పేర్కొంది. అనేక బ్యాంకులు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు రాబోయే రెండేళ్లలో తమ బ్రాంచ్ నెట్‌వర్క్ అంతటా గోల్డ్ లోన్ పంపిణీని విస్తరించాలని యోచిస్తున్నాయి. తద్వారా తమ బ్యాలెన్స్ షీట్లను స్థిరంగా చేసుకోవాలని భావిస్తున్నాయి.

మైక్రోఫైనాన్స్ రుణాల్లో పెరుగుదల పరిమితం కావడంతో ఆ సంస్థలు కూడా బంగారం రుణాలు, ఇతర సెక్యూర్డ్ అప్పుల జారీపై దృష్టి సారిస్తున్నాయి. అదే విధంగా బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఫిన్‌టెక్ సంస్థలు తమ వృద్ధి వ్యూహాలపై కీలక దృష్టి సారించాయి. వేగంగా బ్యాలెన్స్ షీట్‌ను పెంచుకోవడం, విస్తరణ, ఆస్తి నాణ్యత, సెక్యూర్డ్ రుణాల జారీ, లాభదాయకతకు ప్రాధాన్యత ఇస్తున్నాయని నివేదిక తెలిపింది.

గృహ రుణాలు, బంగారం లోన్స్, ఆస్తుల తనఖా వ్యాపారం, ఎంఎస్ఎంఇ ఫైనాన్సింగ్ వంటి రిటైల్ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇటీవల కార్పొరేట్ క్రెడిట్, అన్‌సెక్యూర్డ్ రిటైల్ విభాగాలపై అచీతూచి వ్యవహరిస్తున్నాయి. రుణదాతలు ఆస్తుల రద్దును కఠినతరం చేయడం, వసూళ్లపై దృష్టి సారించడంతో మైక్రోఫైనాన్స్, చిన్న చిన్న అన్‌సెక్యూర్డ్ రుణాలు మందగించాయి. 2025 ఫిబ్రవరి నుండి బంగారు ఆభరణాలపై రుణాలు మూడంకెల వృద్ధి రేటును నమోదు చేస్తున్నాయని ఇటీవల ఆర్‌బిఐ ఓ రిపోర్ట్‌లో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసింది. ఇది మొత్తం క్రెడిట్ విస్తరణ కంటే చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది. ఇది రుణగ్రహీతల ప్రాధాన్యతలలో వేగవంతమైన మార్పును సూచిస్తోందని తెలిపింది.

రెండోదశ పూలింగుకు ఏర్పాట్లు

- ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమల్లెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)
నమోదిత కార్యాలయం : టవర్ 3, 5వ అంతస్తు, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (పశ్చిమ), ముంబై - 400 070.
రీజనల్ కార్యాలయం : 4వ అంతస్తు, జానకి ఎవెన్యూ, నెం.1-11-220/15, బృందావన్ కాలనీ, ఫ్లాట్ నెం.2, బేగంపేట, హైదరాబాద్-500016
సర్ఫాసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు
ఏదైతే, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (సెకండ్) ఆర్డినెన్స్, 2002 (2002 యొక్క ఆర్డర్ 3) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని డిమాండ్ నోటీసు జారీచేసి, ఇక్కడ దిగువ వివరించినట్లుగా రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించు వాస్తవ తేదీ వరకు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద దిగువ సంతకందారుకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు క్రింద వివరించిన ఆస్తిని **లాంఛనప్రాయం/నిర్మాణాత్మకంగా** స్వాధీనంచేసుకున్నారు, మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుటకు **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)** కు తదుపరి వడ్డీతోపాటు ఇందు సూచించిన మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.
రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, డిమాండ్ నోటీసు పంపిన వివరాలు సెక్షన్ 13(2) క్రింద మరియు క్లేయించేసిన మొత్తాలు మరియు స్వాదీనతా తేది దిగువ ఇవ్వబడినవి:
2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేరు మరియు చిరునామా, రుణ భాతా నం. మరియు రుణ మొత్తాలు:
నక్కా భీమరాజు (రుణగ్రహీత), నక్కా తాతా రావు (సహ రుణగ్రహీత), గోసాల రైల్వే కాలనీ షని మందిర్వత్ పిఎస్, జలుక్‌బరి సబ్ డివిజన్, గౌహతి కక్రుపికమ్‌రూప్ - 781034, **ఇక్కడ కూడా:-** రెండవ అంతస్తు తూర్పు వైపు ఫ్లాట్, డోర్ నం. 1-84, కొత్త డోర్ నం.1-156, ఎస్ నం. 67 మూల్యాకనం నం. 1006 ఎస్‌సి నం. 002270 చోదవరం నుండి మాదుగుల ఆర్‌ఓ వద్ద, విశాఖపట్నం 531036.
ఎల్‌ఎఎన్ నం.: LVIZSTL0000090843, రుణ ఒప్పందం తేది : 30/10/2021, రుణ మొత్తాలు: రూ..7,80,000/- (ఏడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) **డిమాండ్ నోటీసు తేది :** 10.10.2025 **ఎన్‌పిఎ తేది:** 04-10-2025
బకాయి మొత్తాలు: రూ.8,16,247.2/- (ఎనమిది లక్షల పదహారు వేల రెండు వందల నలభై ఏడు రూపాయల రెండు పైసలు మాత్రమే)
లాంఛనప్రాయం/నిర్మాణాత్మకంగా స్వాధీనతా తేది : 29-12-2025
ఆస్తి షెడ్యూలు:- ఆస్తి యొక్క ఆ భాగం మరియు పార్సిల్ కొలత విభజింపబడని మరియు పేర్కొనబడని వాటా విస్తీర్ణత 38.6 చ.గజాలు మొత్తం విస్తీర్ణత 193 చ.గజాలు లేదా 155.365 చ.మీ.లు 2వ అంతస్తులో తూర్పు వైపు భాగం తో పాటు ఫ్లింత్ ఏరియా యొక్క కొలత 800 చ.అ.గు.లు., బేరింగ్ డోర్.నం.1-84, కవర్‌చేయబడిన ఎస్.నం.67 అంకుపాలెం హెచ్/ఎ గాంధీ గ్రామం, చోదవరం మండలం, విశాఖపట్నం జిల్లా, ఈ సరిహద్దులతో **తూర్పు:** 16 అడుగుల వెడల్పు రోడ్డు; **పడమర:** మెట్లు, 2వ అంతస్తు పశ్చిమ భాగం తర్వాత అక్కడ సాధారణ మార్గం; **ఉత్తరం:** బందారు దేముడమ్మ మరియు ఇతరుల ఆర్‌సిసి ఇల్లు **దక్షిణం:** సరిక కోటేశ్వర రావు యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు.
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ **సం/- అధీకృత అధికారి**
తేది : 31.12.2025 **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్., తరఫున (గతంలో ఈడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)**

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కో.ఎల్‌టిడి
కార్పొరేట్ కార్యాలయం : 503 మరియు 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఐన్‌స్టైర్ బిజెసి, బికెసి మెయిన్ రోడ్డు, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా(ఇ), ముంబాయి-400051.
నమోదిత కార్యాలయం : కమ్మోర్‌జోన్, బిటి పార్కు, టవర్ బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లి రోడ్డు, చెన్నై-600116, టిఎన్
స్థిరాస్తి కోసం స్వాధీన నోటీసు (అనుబంధం IV) నియమం 8(1)
కింద సంతకం చేసిన వ్యక్తి **ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కో. లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున, నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (పూర్తిగా ఆర్‌బిఐ యాజమాన్యంలో ఉంది)తో రిజిస్టర్ చేయబడిన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఇకపై "**ఎస్ఎమ్ఎఫ్‌జి**"గా సూచిస్తారు) సెక్యూరిటీయైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద, మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3తో ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కింద పేర్కొన్న తేదీతో డిమాండ్ నోటీసును జారీ చేశారు. ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు మీరు రుణగ్రహీతలు (క్రింద పేర్కొన్న పేర్లు) ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించాలని మీరు కోరుతున్నారు. క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడుతోంది, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 8 రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద నాకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద పేర్కొనబడిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని. పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు పేర్కొన్న ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు ఇక్